క్లుప్తంగా

సమాచార హక్కు సమితి క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నాగారం : సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన క్యాలెండర్‌ను మంగళవారం సూర్యాపేటలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతిఒక్కరూ సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షుడు గుంటకండ్ల ముకుందారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వున్నం సత్యనారాయణరావు, తంగెళ్ల లక్ష్మీకాంత్‌రెడ్డి, చేపూరి శివ, దండా వెంకట్‌రెడ్డి, గోవిందరెడ్డి, బండారు శ్రీధర్, ఉపేందర్, మారం వెంకట్‌రెడ్డి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్‌పర్సన్‌కు సన్మానం



మార్కెట్ చైర్‌పర్సన్ దంపతులను సన్మానిస్తున్న నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన ఎల్సోజు చామంతినరేష్‌ను మంగళవారం స్థానిక మార్కెట్ కార్యాలయంలో జలాల్‌పురం కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రాపాక సోమేష్, ఎండీ.అఫీజ్, ఉపేందర్, శ్రీనివాస్, వెంకన్న, యాదగిరి, రవి పాల్గొన్నారు.

గ్రూప్- 2లో 170వ ర్యాంక్



కుంభం విక్రం

అర్వపల్లి : జాజిరెడ్డి గూడెం మండలంలోని పర్సాయపల్లి గ్రామానికి చెందిన కుంభం సోమయ్య -అండాలు కుమారుడు విక్రం మంగళవారం టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్ -2 ఫలితాలలో 170వ ర్యాంక్ సాధించారు. అతడు 2019 నుంచి 2021 వరకు సూర్యాపేట మండలం ఎల్కారం పంచాయతీ కార్యదర్శిగా పనిచేశారు. అలాగే 2021 నుంచి 2024 వరకు ఖమ్మంలో ఎస్సీ కార్పొరేషన్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా చేశారు. అలాగే గ్రూప్ -4కు ఎంపికై ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా విక్రంను పలువురు అభినందించారు.

క్షేత్రపాలకుడికి ఆకుపూజ



హనుమాన్ దేవాలయంలో పూజలు చేస్తున్న నిర్వాహకులు

అర్వపల్లి : మండలంలోని తిమ్మాపురం శివారులో గల సూర్యక్షేత్రం ఆవరణలో ఉన్న కార్యసిద్ధి వీరహనుమాన్ దేవాలయంలో మంగళవారం ఆంజనేయస్వామికి ఆకుపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ, ఆరాధన, సేవాకాలం, అలంకరణ, పంచామృతాలతో అభిషేకం, గంధసింధూరం, ఆకుపూజ, మంగళశాసనం కార్యక్రమాలు జరిపారు. అలాగే రామకోటి స్థూపాన్ని భక్తులు దర్శించుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు, అర్చకులు పాల్గొన్నారు.

దయాకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

తిరుమలగిరి (తుంగతుర్తి) : ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అద్దంకి దయాకర్‌ను ఎంపిక చేయడం పట్ల అద్దంకి యువసేన రాష్ట్ర అధ్యక్షుడు యామగాని యాదగిరిగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో దయాకర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. 20సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంతో పాటు కాంగ్రెస్ అభివృద్ధికి దయాకర్ కృషి చేశారన్నారు. కలిసిన వారిలో వీరేష్, సోమన్న, శ్రీను, అంజయ్య, ప్రవీణ్, వెంకన్న ఉన్నారు.

అర్వపల్లి : ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్‌ను మంగళవారం హైదరాబాద్‌లో మండలంలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి కేసాని రాహుల్, మండల నాయకుడు నితిన్‌నాయుడు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి అభినందనలు తెలిపారు.

ఆటలు ఆడేదెలా..



వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడా మైదానం

- అలంకారప్రాయంగా క్రీడామైదానాలు
- మైదానాలలో కానరాని క్రీడా సామగ్రి. మౌలిక వసతులు
- ఆటలు ఆడేందుకు ఆసక్తి చూపని చిన్నారులు, యువకులు

చివ్వెంల : గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులు, యువకులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నేడు అలంకారప్రాయంగా మారాయి. దీంతో లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఈ ఆట స్థలాలు నిరుపయోగంగా ఉంటున్నాయి. అసంపూర్తి నిర్మాణాలు, కానరాని సౌకర్యాలతో ఆనవాళ్లు కోల్పోయి, పాలకుల వైఫల్యాన్ని ఎత్తిచూపుతున్నాయి. మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలు పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవడంలో అధికారులు విఫలమయ్యారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని 31గ్రామపంచాయతీలు ఉన్నాయి. వాటిలోని పలు గ్రామపంచాయతీల్లో నిర్మాణాలు పూర్తికాగా, మిగతా కొన్ని చోట్ల భూవివాదాల కారణంగా, ప్రభుత్వ భూమి అందుబాటులో లేకపోవడంతో నిర్మాణాలు పూర్తి చేయలేకపోయారు. పూర్తి చేసిన నిర్మాణాలు సైతం అనుకూలంగా లేక క్రీడాకారులు ఆటలు ఆడే పరిస్థితులు లేకుండా పోయాయి.

అసంపూర్తి నిర్మాణాలు, అరకొర వసతులు..

క్రీడా ప్రాంగణాల్లో క్రీడాకారులకు అనువుగా ఉండే విధంగా ప్రభుత్వం పలు వసతులతో కూడిన నిర్మాణాలు చేపట్టేలా ఆదేశాలు ఇచ్చింది. అందులో భాగంగానే క్రీడా ప్రాంగణాల్లో స్వాగత బోర్డు, వాలీబాల్ కోర్టు, కబడ్డీ కోర్టు, ఖోఖో, లాంగ్ జంప్‌తో పాటు పలు ఆటలు ఆడుకునేందుకు అనుకూలంగా అన్ని రకాల వసతులు కల్పించాల్సి ఉంది. అదే విధంగా క్రీడా మైదానంలో వాకింగ్ ట్రాక్, వ్యాయామం చేసుకునేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. కాని క్షేత్రస్థాయిలో ఇవి అనుకున్న మేర కానరావడం లేదు.

ఆరంభ శూరత్వమే..

క్రీడా ప్రాంగణాలు ఏర్పాటులో పాలకుల ఆరంభ శూరత్వమే కనిపిస్తోంది. నిర్మాణ సమయంలో తొలుత ఎంతో ఆసక్తి కనబర్చిన అధికార యంత్రాంగం తర్వాత అటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతో చాలా చోట్ల అసంపూర్తి నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి. మరికొన్ని చోట్ల అరకొర వసతుల కారణంగా, సరైన దారిలేని కారణంగా నిరుపయోగంగా మారాయి. క్రీడాప్రాంగణాల్లో పిచ్చిమొక్కలు పెరిగి వనాలను తలపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల యువకులు కోరుతున్నారు.

ఆడుకునేందుకు వీలేకుండా ఉంది

మా గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసి క్రీడా ప్రాంగణం ఆడుకునేందుకు వీలు లేకుండా ఉంది. కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. మైదానంలో పిచ్చిమొక్కలు పెరిగి వనాలను తలపిస్తున్నాయి. అధికారులు సౌకర్యాలు కల్పించి వినియోగంలోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలి.

– సీహెచ్.కిరణ్‌కుమార్, వట్టిఖమ్మంపహాడ్

వినియోగంలోకి వచ్చేలా చర్యలు

గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగాణాలు పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నాము. పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యను త్వరలోనే పరిష్కరించి అందుబాటులోకి తీసుకువస్తాం.

– సీహెచ్, సంతోష్‌కుమార్, ఎంపీడీఓ, చివ్వెంల

స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు ఏవీ సారూ..!



ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న గురుకుల పాఠశాల విద్యార్థులు, బీఆర్‌ఎస్ నాయకులు

తుంగతుర్తి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇస్తామన్న స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు, రూ.5లక్షల విద్యాభరోసా కార్డులు, గురుకుల పాఠశాలలో మెరుగైన వసతుల కల్పన హామీని అమలు చేయాలని మండల కేంద్రంలో గురుకుల విద్యార్థులు మంగళవారం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16నెలలు గడిస్తున్నా ఇప్పటి వరకు ఇస్తానన్న హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్‌ఎస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, శ్రీనివాస్, రవికుమార్, మల్లేష్, సాయికిరణ్, నాగమల్లు, విద్యార్థులు మల్లేపాక శృతి, వర్ష, కీర్తన, కావ్య పాల్గొన్నారు.

14న సీతారామచంద్ర స్వామి కల్యాణమహోత్సవం

నాగారం : మండలంలోని ఫణిగిరి గ్రామంలో ఈ నెల 14న శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కల్యాణానికి రావాలని కోరుతూ కమిటీ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే సామేల్‌ను తిరుమలగిరిలో కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. కలిసిన వారిలో ఆలయ కమిటీ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, వైస్‌చైర్మన్ సోమయ్య, కాంగ్రెస్ నాయకులు ఎర్ర యాదగిరి, వెంకన్న, నర్సింహారెడ్డి, రాంరెడ్డి, నాతి వెంకన్న, జాన్‌వెస్లీ, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఖమ్మం సభకు వెళ్లిన నాయకులు

నూతనకల్ : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ సుభాష్‌చంద్రబోస్ అలియాస్ రవన్న వర్ధంతి సభను మంగళవారం ఖమ్మంలో నిర్వహించారు. ఈ సభకు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి ఆ పార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్నా అశోక్, చీమల సోమయ్య, ఎడమకంటి దినేష్, భయ్యా వెంకన్న, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి



పాఠశాలకు జాతీయ నాయకుల చిత్రపటాలు, ఇతర సామగ్రి అందజేస్తున్న కృష్ణకుమార్

పెన్‌పహాడ్ : విద్యార్థులు చదువు, విజ్ఞానంతో పాటు వివిధ రంగాల్లో రాణించాలని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, విభిన్న పాత్రాభినయ కళాకారులు, రచయిత, సమాజ సేవకులు, పర్యావరణ వేత్త డాక్టర్ పెండెం కృష్ణకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని లింగాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ నాయకుల చిత్రపటాలు, వాటర్‌క్యాన్, మెడికల్ కిట్, పెద్ద గోడ గడియారం, వరల్డ్ మ్యాప్, ఇండియా మ్యాప్, తెలంగాణ మ్యాప్‌లు, క్లాత్ సంచులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో ప్రతిఒక్కరూ విద్యార్థులు నూతన విధానాలకు తగ్గట్టుగా నైపుణ్యం అలవర్చుకోవాలన్నారు. అనంతరం పెండెం కృష్ణకుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జమాల్ షరీఫ్, ఉపాధ్యాయులు కాసీం, రవిబాబు, కందుకూరి శివశంకర్, మంజూర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎండిన వరిపంట పొలాల పరిశీలన



పెన్‌పహాడ్ : ఎండిన పంటను పరిశీలిస్తున్న నెమ్మాది వెంకటేశ్వర్లు తదితరులు

పెన్‌పహాడ్ : ప్రభుత్వం నిర్లక్ష్యంతో శ్రీరాంసాగర్ ఆయకట్టు కింద ఉన్న పెన్‌పహాడ్, మునగాల, చివ్వెంల మండలాల పరిధిలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ధర్మాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని తుల్జారావుపేటలో ఎండిన వరి పొలాలను బాధిత రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడంతో శ్రీరాంసాగర్ ఆయకట్టు కింద ఉన్న తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల గ్రామ రైతాంగం తీవ్రంగా నష్టపోయారని అన్నారు. పూర్తిగా ఎండిపోయిన పొలాలను కాపాడానికి రెండు వారాల క్రితమే నీరు విడుదల చేస్తే ఇంత నష్టం జరిగేది కాదన్నారు. ఎండిపోయిన ప్రతి ఎకరానికి రూ.30వేల నష్టపరిహారం ఇవ్వాలని, రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి రైతులను ఆదుకోవాలని, వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి గ్రామంలో పశువులకు నీటి తొట్లు ఏర్పాటు చేసి నీటితో నింపాలన్నారు. ప్రతి గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, మండల కమిటీ సభ్యులు నెమ్మాది లక్ష్మి, బాణోతు వీర్యానాయక్, మంచికంటి వెంకన్న, జానకిరాములు, బద్రు, జానయ్య, నెమ్మాది హుస్సేన్, రాములు, శ్రీను పాల్గొన్నారు.

ఎండిన పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలి

ఆత్మకూర్ (ఎస్) : కాంగ్రెస్ ప్రభుత్వం పంట పొలాలకు సాగునీరు అందించే పరిస్థితి లేకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయని, ఎండిపోయిన పొలాలకు ఎకరానికి రూ.30వేల నష్టపరిహారం ఇవ్వాలని బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎండిన వరిపొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థతతో సాగుచేసిన పొలాలు ఎండిపోతున్నాయన్నారు. ఎస్సారెస్పీ ద్వారా వారాబంధీ లేకుండా నీరు వదిలితే సాగు చేసిన వరి దక్కేదని, కనీసం చెరువులోకి కూడా నీళ్లు రాకపోవడంతో భూగర్భ జలాల అడుగంటి బోర్లు పోయడం లేదన్నారు. కార్యక్రమంలో రైతులు తోట మల్లయ్య, జంపాల అంజయ్య, ఎస్కే గఫార్, చెన్నబోయిన బుచ్చిబాబు, కడపర్తి కృష్ణయ్య ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ తర్వాతే నియామకాలు చేపట్టాలి



తిరుమలగిరి (తుంగతుర్తి) : దీక్ష నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : ఎస్సీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగాల పరీక్షల ఫలితాలు విడుదల చేయాలని, అప్పటి వరకు నియామకాలను నిలిపివేయాలని కోరుతూ మంగళవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమయ్య మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం రూపందాల్చే వరకు రాష్ట్రంలో గ్రూపు-1, గ్రూపు-2, గ్రూపు-3 ఉద్యోగ ఫలితాలను, నియామకాలను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ దీక్షను సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పోరెండ్ల లక్ష్మయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో కందుకూరి శ్రీను, వేముల వెంకన్న, రవి, శ్రీకాంత్, ఎల్లయ్య, రోశయ్య, నాగార్జున్, రమేష్, శ్రీను, ప్రభాకర్, పరశురాములు, మహేష్, సురేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

సూర్యాపేట : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం లేకుండా ఉద్యోగ ఫలితాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడారు. మంద కృష్ణమాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాల పోరాటంతో సాధించిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను మాదిగ జాతి నోటి కాడి ముద్దను దూరం చేస్తుంది రేవంత్‌రెడ్డి సర్కార్ అని, అందరికంటే ముందే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని అసెంబ్లీలో మాట ఇచ్చిన రేవంత్‌రెడ్డి నేడు మాదిగ జాతికి ద్రోహం చేస్తూ మాలల కుట్రలకు, మాలల ఒత్తిళ్లకు లొంగి వర్గీకరణ లేకుండా ఫలితాలను ప్రకటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజవర్గ ఇన్‌చార్జ్ ములకలపల్లి రవి మాదిగ, మిర్యాల చిన్ని మాదిగ, పల్లెల రాములు మాదిగ, శ్రావణ్ మాదిగ, మహేష్ మాదిగ, ఎలంధర్ మాదిగ, శేఖర్ మాదిగ, చింటూ మాదిగ, రాకేష్ మాదిగ, శీను మాదిగ, మహేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

రూ.55లక్షలతో సీసీరోడ్ల నిర్మాణం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఎమ్మెల్యే సామేల్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.55లక్షలతో సీసీరోడ్లు నిర్మిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి తెలిపారు. జాజిరెడ్డిగూడెంలో మంగళవారం 1వ వార్డు నుంచి హైవే రోడ్డు వరకు చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో సుమారు కిలోమీటరున్నర పొడవున సీసీరోడ్లు నిర్మించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, జలేందర్, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, యాదయ్య, రింగు సత్యం, పాపయ్య, మాదగాని విక్రం, పరమేష్, కుమార్, కిరణ్, కోటి, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి పాలన దేశానికి దిక్సూచి

- ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్ పక్కన చెవిటి వెంకన్న తదితరులు

తుంగతుర్తి : తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న పాలన దేశానికి దిక్సూచిలా ఉందని, దేశంలో ఏ రాష్ట్రం చేయనటువంటి బీసీల కులగణన, ఎస్సీ వర్గీకరణ సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో మాత్రమే సాధ్యమైందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గం స్థాయి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేసిన బీసీల కులగణనతో పాటు ఎస్సీ వర్గీకరణ చేసినందుకు ఈ నెల 16న నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు ఆ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో హత్యలు, దౌర్జన్యాలు, భూకబ్జాలు, మోసపూరిత విధానాలు చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కులగణన ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గ అభివృద్ధికి రూ.1300కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టానని తెలిపారు. తుంగతుర్తిలో నిర్వహించే కృతజ్ఞత సభకు రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్నయాదవ్, కాంగ్రెస్ నాయకుడు గుడిపాటి నర్సయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావు, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, తిరుమలగిరి, తుంగతుర్తి, మోత్కూర్, శాలిగౌరారం మార్కెట్ కమిటీల చైర్మన్‌లు ఎల్సోజు చామంతి, తీగల గిరిధర్‌రెడ్డి, నిర్మల విమల, వైస్‌చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, వివిధ మండలాల అధ్యక్షులు గోవర్ధన్, నరేష్, తొడుసు లింగయ్య, అవిలమల్లు, సుధాకర్‌రెడ్డి, రేగటి రవి, కడియం పరమేశ్వర్, కొమ్ము జోహర్, గుడిపాటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం



అర్వపల్లి : కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సామేల్

అర్వపల్లి : మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం అర్వపల్లిలో నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం, అడ్డగూడూరు, నూతనకల్, మద్దిరాల మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా రూ.7,56,87,696 పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్‌లు చామంతినరేష్, విమల, గిరిధర్‌రెడ్డి, నాయబ్ తహసీల్దార్ సీహెచ్.యాదగిరి, ఆర్‌ఐలు వెంకట్‌రెడ్డి, ప్రసన్న, నాయకులు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, ఇందుర్తి వెంకట్‌రెడ్డి, కె.అవిలయ్య, వేల్పుల రమేష్, దాసరి సోమయ్య, బద్దం యాదగిరి, బైరబోయిన మహారాజు, సైదులు, పందిరి సురేందర్, జీడి వీరస్వామి, దిర్శనపు కృష్ణమూర్తి, ఆయా మండలాల పీఏసీఎస్ చైర్మన్‌లు, మార్కెట్ డైరెక్టర్లు, తహసీల్దార్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులపై దాడులను అరికట్టాలని వినతి



ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతిపత్రం అందజేస్తున్న బాలునాయక్

సూర్యాపేట : లంబాడీలు, గిరిజనులపై రోజురోజుకు జరుగుతున్న దాడులను అరికట్టాలని లంబాడీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేసి మాట్లాడారు. సమాజంలో వెనుకబడిన లంబాడీలు, గిరిజనులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జనాభా ప్రాతిపదికన గిరిజనులకు లంబాడీలకు రిజర్వేషన్ పెంచాలని సూచించారు. లంబాడీలు, గిరిజన విద్యార్థులు విద్యారంగంలో రాణించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు సురేష్‌నాయక్, లంబాడీ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు హరీష్‌నాయక్, నాయకులు నరసింహానాయక్ పలువురు పాల్గొన్నారు.

తొట్ల మల్సూర్ సేవలు మరువలేనివి



మల్సూర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నూతనకల్ : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కల్లుగీత కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు తొట్ల మల్సూర్ సేవలు మరువలేనివని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో మల్సూర్ 26వ వర్ధంతి నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నైజాం, రజాకార్లు, భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడి వెట్టిచాకిరీ విముక్తి కోసం ఉద్యమాలు నిర్వహించిన మహనీయుడని ఆయన తెలిపారు. గీసేవాడిదే చెట్టు, దున్నేవాడిదే భూమి కావాలని పోరాటాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేసి మల్సూర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు బత్తుల జనార్దన్, తొట్ల లింగయ్య, బొజ్జ శ్రీను, బత్తుల తిరుమలేష్, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, ముండ్ల సంజీవ, బాణాల విజయ్, బద్దం రాంరెడ్డి, తొట్ల అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నాగారం : మండలంలోని డి.కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయుల పాత్రలను పోషించి పలువురిని అలరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మూల మంజుల, గుడ్డేటి లక్ష్మణ్, సుజాత, జానకి, హైమావతి, వీరస్వామి, సీఆర్పీ హరిప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



సర్వే చేస్తున్న నాయకులు

భానుపురి (సూర్యాపేట) : అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం వన్‌టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 23వ వార్డులో పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు కట్టిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 15నెలలు అవుతున్నా నేటికీ ఏ ఒక్కరికి ఇల్లు నిర్మించిన పాపాన పోలేదన్నారు. పట్టణ ప్రాంతంలో ఉన్న కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, సత్యం, మల్లేష్, వెంకటమ్మ, మల్లమ్మ, పద్మ, కవిత ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నూతనకల్ : అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను మండల పోలీసులు మంగళవారం పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎస్ఐ మహేంద్రనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మాచనపల్లి, లింగంపల్లి గ్రామశివారులో ప్రవహించే పాలేరు వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న సురుగు హరికృష్ణ, కారింగుల వెంకన్న ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

చివ్వెంల : మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది జటంగి వెంకటేశ్వర్లుయాదవ్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుమారుడు, జూనియర్ అడ్వకేట్ శ్రీనాథ్‌యాదవ్‌కు జిల్లా కోర్టు జూనియర్ న్యాయవాదులు మంగళవారం రూ.6500 అతడి ప్రాక్టీస్‌కు అవసరమయ్యే పుస్తకాల కొనుగోలుకు ఆర్థికసాయంగా అందజేశారు. కార్యక్రమంలో పెండెం వాణి, సుంకర రవికుమార్, పోలోజు మధు, ప్రియదర్శిని, రమేష్ పాల్గొన్నారు.